
భావగీతం
కవిశిరోమణి
ఆచార్య రావికంటి వసునందన్

# భావగీతం

## దీర్ఘకావ్యం

**కవిశిరోమణి**
**ఆచార్య రావికంటి వసునందన్**

# Bhavagatham

by ***Kavishiromani***

## Prof. Raavikanti Vasunandan

**© Writer**

**Prof. Raavikanti Vasunandan**
Dr.B.R. Ambedkar Open University
Road No.46, Jubilee Hills, Hyderabad-33.
Cell: 9849852182

First Edition: **2010**

Price: **Rs. 30/-**

Cover Design: **M. Ramesh**

*For Copies:*
**All Branches of Vishalandhra**

*Printed at:*
**Vipla Computer Services**
*(Designers & Multicolour Offset Printers)*
Nallakunta, Hyderabad - 500 044.
Ph.: 2765 4003, 2767 6910, 27677078

ఓం

1. ఎన్నో వేదనలోర్చుచుంటి భవదీయేచ్ఛాప్రకారంబుగా
మన్నుల్ మిన్నులు గ్రమ్మివేసెడి జగన్మాయా ప్రభావంబుతో
కన్నాకై వటపత్రశాయి! పరిరక్షా స్ఫూర్తి భాసించి నా
కన్నయ్యా! కడలేని యాతనల దిక్కై కావరావే దయన్

2. నీవె తీయగ నొప్పు మాయతెరలన్ నిర్హేతుక ప్రీతితో
నీవే కోయగ కర్మ బంధముల నిర్ణిద్రంబుగా జెల్లెడిన్
నీవే తప్ప నితఃపరంబెరుగనే నిర్వేద చిత్తంబుతో
నీవే దిక్కని నీవె మ్రొక్కనుచు నిర్ణీతంబుగా గొల్చెదన్

3. ఎంతటి దుఃఖమిద్ది హృదయేశ్వర! గ్రుద్దిన గ్రుద్దు గ్రుద్దుగా
స్వాంతము బొప్పొడింబొనర సల్పుచునున్నది; కాలకూటమై
యంతము లేక నాంత్రతతి నంతయు జీల్చుచునున్నదెందు నా
వంతయు శాంతిలేని పెనువంతల గూల్చుచు నున్నదేమనన్

4. నీవె హృషీకనాథుడవు నిశ్చయ బుద్ధిని నిర్ణయించినన్
నీవె నిరంజనాకృతివి నిర్మల సత్కరుణా ప్రవృత్తివై
నీవె సృజించ పెంచగను నిక్కిన ద్రుంచగ జీవజాలమున్
నీవె తలంచ దిక్కగుచు నిల్చెద వెప్పుడు దిక్కు దిక్కులన్

5. కావున గావగావలయు కారణకారణ! శోకవారణా!
పావనచిత్త వారణ విపద్వినివారణ కీర్తి చారణా!
నీవె రసార్ద్ర మూర్తివి! వినీత రసోచిత సత్ప్రబంధ సం
సేవలొనర్తు నావరణ సిద్ధి వెలుంగవె గుండెపాదులన్

6. **కరుణరసమ్ము** కన్గొనలగ్రాలు దయామతి! పద్మకాంతి సం
చరణ కటాక్షరమ్యరుచి! శాంకర విద్యుతి! దివ్య సాంఘికా
వరణ విశేషశాంతి మత వైభవలోక విధాత! బుద్ధదే
వర! నిలువెల్ల వత్సలత భాసిలు నిన్వినుతింప విందగున్

7. ఎవ్వని గుండె కొట్టుకొనె నెంతయు నెండిన బోధిపత్రమై
రివ్వన నంబరాంతరము రెక్కల దున్నుకపోవు నంచ కె
వ్వెవ్వని యంపవాదర భువిన్బడ హత్తుకొనెన్ దయాళువై
చివ్వన గ్రోవి గారుణిక శేఖరమై యమృతమ్ము జిమ్ముచున్

8. ఎంత కృపారసాంబుధివొ! ఇంతని యెంచక చేతనైన సా
మంతము వారధిన్ సలుప మన్నన మచ్చిక జేసి మేని నా
ద్యంతము బట్టి చిట్టియుడుతన్ తనివొందగ బామి, కాకము
న్నంతము సేయబూనక దయన్ క్షమియించితివయ్య రాఘవా!

9. ఎంతటి మెప్పు గల్గ నెవడేనియు బోయను గౌగిలించునే!
ఎంతటి యాకలైన నెవడేనియు నెంగిలి పండ్లు ముట్టునే!
ఎంతటి యాపదైన నెవడేనియు క్రోతుల నాశ్రయించునే!
వింతలు నీ ప్రసాదగుణవృత్తులు కొందరియందు రాఘవా!

10. గొల్లది తల్లి! స్నేహితులో గోపకుమారులు! దొంగిలింతలే
మల్లుతనాలు! నెత్తిపయి మచ్చల నెమ్మిలి ఈక! చేతలన్
పెల్లగు జూదరుల్ నటులె ప్రేముడి బాంధవు లెంచిచూడనీ
యుల్లము వెన్నపూస! లలితోత్పల నీలశరీర మాధవా!

11. రక్షామూర్తివి నీవెగాన పరిచర్యాదీక్ష గీర్తించెదన్
రక్షోభావములెల్లమాపి సుగుణవ్రాతంబుగీలించి సం
రక్షాపేక్ష నుపేక్ష సేయక జనుల్ రంజిల్లగా జేయుమా
వక్షస్సంస్థిత వైజయంతిసుషమాపద్బాంధవా మాధవా!

12. దయతో వేదములుద్ధరించి, గిరి మీదన్ మోసి, పూర్ణేందు కాం
తి యశస్స్ఫూర్తి ధరన్బరించి, నిగమోద్దీప్త ప్రకారంబుగా
నయరీతిన్ జను బాల వృద్ధ సుమనో నాశంబు వారించి, ర
మ్యయదుస్వామ్యము జూపి, బుద్ధమతినోమన్నీవెగా మాధవా!

# పంచాక్షరి




కవిశిరోమణి
ఆచార్య రావికంటి వసునందన్

# పంచాక్షరి

(శివకేశవాద్వైత కావ్యం)

జగన్మాంబ ప్రచురణలు
హైదరాబాద్

కవిశిరోమణి

**ఆచార్య రావికంటి వసునందన్**

# PANCHAKSHARI

by ***Kavishiromani***

**Prof. Raavikanti Vasunandan**

**© Writer**

**Prof. Raavikanti Vasunandan**
Professor of Telugu
Principal Investigator UGC Major Research Project
Dr.B.R. Ambedkar Open University, Hyderabad-33.
Cell: 9849852182

First Edition: **2010**

Price: **Rs. 30/-**

*For Copies:*
**All Branches of Vishalandhra**

*Printed at:*
**Vipla Computer Services**
*(Designers & Multicolour Offset Printers)*
Nallakunta, Hyderabad - 500 044.
Ph.: 2765 4003, 2767 6910, 27677078

# నాంది

పుంజీభూత మహోమహోన్నతుడు శంభుస్వాంతుడాగ్నేయ దృ
గ్రంజత్ఫాలుడుదార దారమిత సర్వాంగుండు భాసిల్లెడిన్
కంజాక్షస్థిత సంపదష్టక శుభాకారుండు శాంతిస్ఫుర
న్మంజుస్మేరుడు సేవకాయిత మహానందీశ భృంగీశుడై 1

దిందిందిమ్మని మ్రోయు మద్దెలల నుద్దీపించ నుత్సాహమా
నందంబై శివభూమి నర్తనముగాంచన్ తాళముల్వేయ దా
నందింగూడినభృంగి తాండవము నించన్ పార్వతీజాని పెం
పొందం జూచు జరాచరమ్ములును నూర్పుల్బట్టి తల్లీలయున్ 2

తన దాంపత్యము కాపు విఘ్నపతి కందస్వామి సమ్మోదితా
ననులై భక్తులనెల్లనేలగ మహానందంబుగా తాండవం
బొనరించున్ నటరాజశేఖరుడుమాపూర్ణుండు దివ్యార్భటిన్
గన లోకంబులనెల్ల డమ్మరము నోంకారంబు నిండించగన్ 3

పెలుచన్ పెద్దకుటుంబమిద్దరిదరున్ పెండ్లాలతో దంఢ్రికొ
డ్కులు శోభిల్లగ వచ్చిపోవు నతిథుల్ గొప్పైన చుట్టాలు సే
వల నత్యంతముదేలు ప్రామథ పరీవారమ్ములున్ వెల్గుతా
పెలు కామారికి కాటియున్కికి పురీవిధ్వంస చిచ్ఛక్తికిన్ 4

ఘన పంచాక్షర మంత్రరూపము, శుభాకారంబు, సన్మౌని పూ
జన సంస్కారము, యోగవహ్నినిటలాక్షానంత శాక్తేయ భా
జన మాహాత్మ్యము, లోకపాలన విభాస్వంత స్వతంత్ర ప్రయో
జన సంపూర్ణము, పార్వతీయుత మహేశానత్వ మాద్యంతమున్ 5

లయమే సృష్టిపునాదియన్న యొక సూత్రంబొప్ప గాబోలు దా
లయమున్ జేయుచు జన్మకర్మలకు మూలంబై ప్రవర్తించెడిన్
నియమంబొప్ప దపస్వియై, మదనజిన్మృత్యుంజయ స్ఫూర్తియై,
రయమున్ భవ్యమనస్వియై, శివుడు మార్కండేయ సంరక్షియై 6

చేయునదేమొ రక్ష తన చేత గ్రహించునదేమొ భిక్ష, తా
బూయునదేమొ బూది కొలబోయును దివ్య విభూతి నాశ్రిత
ధ్యేయముదీర, జుట్టునది దిక్కులె దిక్కగుదానె, భక్త ని
శ్రేయసభాతి నేదిశకు జెందని చూడ్కులవాడు నిత్యమున్ 7

ఎవ్వడు విష్ణు పాదజల మెప్పటికిన్ శిరసావహించునో
ఎవ్వని భార్య వైష్ణవి నుతింప విమోహినియై రహించునో
ఎవ్వని రామతారక మహేశ్వర సంస్మృతి మేలుసేయు నే
నవ్విభు నాదిదేవు శివు నవ్యయు నద్భుతు నాశ్రయించెదన్ 8

అరయగ విష్ణునామమె మహాయుధమూర్తి త్రిశూలమై, నిరం
తర వలితాదిశేషకులదాములు పాములు వేష్టనమ్ములై
వరమణి కుండలమ్ములయి వజ్రగళాభరణమ్ములై కటిన్
కరముగ యోగపట్టెలయి కంకణ నూపుర రూపులై మనన్ 9

కలుములకాంత సోదరుని కమ్మనికాంతిని గొంతుమంటలన్
పులుముకొనంగనెంచి తలపూవుగనెత్తెనొ కాక నెంతయున్
బలపడియుండు కేశవశివద్వయమందు నభేదమంచు భ
క్తులకుపదేశమిచ్చు భవదూరుని శంకరుఁబ్రస్తుతించెదన్ 10

వినుతింతున్ వినుతామరప్రమథ విశ్వేశా! మహేశా! శివా!
తనుమధ్యాంకితమైన మేనిసగమీదన్ శుద్ధ సాంసారికా!
కనగావచ్చునె కాలకూటమును లోకక్షేమ కాంక్షన్ తనం
తనె దా మ్రింగెడి వెఱ్ఱి యెందు పరమాత్మా! నీకు జోహారువుల్ 11

# అష్టాక్షరి




కవిశిరోమణి
ఆచార్య రావికంటి వసునందన్

# అష్టాక్షరి

కవిశిరోమణి
ఆచార్య రావికంటి వసునందన్

# Ashtakshari

by ***Kavishiromani***

## Prof. Raavikanti Vasunandan

**© Writer**

**Prof. Raavikanti Vasunandan**
Dr.B.R. Ambedkar Open University
Road No.46, Jubilee Hills, Hyderabad-33.
Cell: 9849852182

First Edition: **2009**

Price: **Rs.60/-**

*For Copies:*
**All Branches of Vishalandhra**

Printed at:
**Yadu Graphics**
3-2-798. STU Bhavan, Opp. Lane to Manjeera Hotel,
Kachiguda, Hyderabad - 500 027.
Ph: 040-66849860

# అష్టాక్షరి

1. చెప్పంగంటిని పద్యకావ్యముల రాశీభూతమౌ నీ కృపన్
మెప్పందన్మను రామకృష్ణ కథనోన్మేష స్వభావమ్ముతో
విప్పంబూనెదనింక దక్కుగల సంవిత్కోశముల్ భక్తిమై
నప్పా! శ్రీ వసునందన స్మరణ! కృష్ణా! ఆపదుద్ధారకా!

2. దయతో జూడుము మీదజెప్పెడి భవత్సారమ్య లీలాకృతుల్
లయ జన్మ స్థితి కారణంబులు నధర్మక్షోభ విక్రాంతి సం
చయ దుర్దాంత నివారణంబులు సువిశ్రాంతాగమ స్థానముల్
నయ రీతిన్ వసునందన స్మరణ! కృష్ణా! ఆపదుద్ధారకా!

3. మీనంబై కమఠంబునై కిటియునై మేనారసింహంబునై
తానంతై మను వామనంబునయి చేతన్ భార్గవంబై ప్రబు
ద్ధానందం బయి కల్కియై వెలుగు నీ రమ్య ప్రభావంబు ప్ర
జ్ఞానంబై వసునందన స్మరణ! కృష్ణా! ఆపదుద్ధారకా!

4. మీనావతార సత్కథ
మానిత నిర్లేప గుణము మదినెలకొనగన్
మానవుల దేల్చు ఘన స
న్మానమ్ముల గూర్చు వెతల మానుపు నెపుడున్

5. జాతిని మట్టుబెట్టగను శాత్రవుడెందును సంస్క్రియాధన
వ్రాతము దోచు జాతి మత వాదము భేదము సేయు సోమకుం
డాతత వేద సంస్కృతి సురాళికి జీవమటంచు నెంచి తా
ధాతముఖాబ్జపాళి మధుధారవలెన్ వడగట్టి దొంగిలెన్

6. పెన్నిద్దుర విడ చదువుల
పెన్నిధి గోల్పడిన పేదవిధి కాతరుడై
వన్నెయు వాసియు మాసి త్వ
రన్నారాయణుని జేరి రక్షణవేడెన్

7. నారాయణ! దామోదర!
సారామల వేద వేద్య! చదువుల నెల్లన్
చోరత సోమక దనుజుడు
వారక గొనిపోయె దెలియ వ్యర్థుడనైతిన్

8. లోకమ్ముల లోకేశుల
లోకస్థుల దెలుప నిగమ లోకమునిడి నా
పోకడ బెనిచిన నీకృప
బ్రాకటముగ గోలు పడితి రక్షింపదగున్

9. అనుచున్ వేడుచునుండ శ్రీహరిని – వేదాళిందలందాల్చి మూ
టనుగా నేగుచు దానవుండు నొకచోటన్ నిల్చి మార్గ శ్రమా
పనయమ్మున్ గని దిక్కులన్ గని మహాభారంబు నెన్నాళ్లు మో
యనగున్ దాచెదగాక నెందునయినన్నాదిత్య నాశంబుగాన్

10. అని సుభద్రమైన యనువుకై యసురుడు
తలపసాగె దలను దట్టుకొనుచు
ముక్కు గోకికొనుచు ముందును వెనుకయు
దేల్చుకొనగలేక దేపతేప

11. భూమి లోతుగ ద్రవ్వి పూడ్చెద నంటినా
సర్వ సర్వంసహ శత్రు పక్ష
ఏటి నీటనుముంచి యేగెదనంటినా
వారుణంబది వారి వంతపాట
అగ్నియందాహుతి యగునట్లు జేతునా
హవ్యవాహుడు వాడు నవలివైపె
వెసదున్క లొనరించి విసిరెదనంటినా
అన్నిదిక్కుల గాలి యమర గతియె

ఆకసమునెక్కి చుక్కల యందు బెట్ట
వాని మగడు శశాంకుండు వలదు వలదు
ఎట్టులైన నెప్పటికైన నెవరికైన
దక్కకుండగ జేయగా దగునటంచు

12. తనకుందానె జలస్తం
భన విద్యను బూని జలధి పడకను శ్రుతులన్
తన కడుపులోనె బెట్టుకొ
నెను దనుజుడు తెలివిమీరి నిశ్చింతకుడై

13. వ్యాధియు జరయును మృతియును
బాధింపని తెరవు జొచ్చె ప్రతిభాస్పదుడై
మేధావి యసురుడంతట
బాధావిలమయ్యె నబ్జభవసృష్టి పయిన్

14. మీనంబై శ్రీవిష్ణుడు
తానంబుధి జొచ్చె నసురదర్పము మాపన్
సానందితాజ ఋషి సం
తానుండై యద్భుతావతారము దోపన్

15. పెదకొమ్ము యముడును బెదవులు వహ్నియు
ప్రక్కలు దిక్కులు రెక్కలు వలి
పొరి ధూమకేతువు పుచ్ఛంబు గన్నులు
సూర్యచంద్ర ప్రభా శోభనములు
బ్రహ్మాండమది నోరు గ్రహగోళ సంకీర్ణ
విస్తృతానంతంబు విరివి వెన్ను
నక్ర తిమింగల చక్ర పూర్ణాంబుధి
పొలుసుల గొలుసుల వెలుగు కడుపు

నమర నమరహితార్థమై నలువగావ
నబ్ధిశయనుడు వేదాళి నవధరించ
సోమకుని జంప సజ్జన స్తోమమలర
**మీనవేషము** లదర పెన్మీనమయ్యె

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2116**

* * *

**Read other books of Prof. R. Vasunandan @**

**http://kinige.com/kbrowse.php?via=author&name=Kavishiromani+Acharya+Ravikanti+Vasunandan&id=722**